www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 132 | సోమవారం | 10, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# అభ్యర్థులు ఖరారు..

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి, శంకర్‌నాయక్

**ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం** | **ఒక సీటు మిత్రపక్షం సీపీఐకి కేటాయింపు** | **నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు**

- అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ సామాజిక న్యాయం
- ఎస్సీ, ఎస్టీతోపాటు మహిళకు సీటు కేటాయింపు
- అనూహ్యంగా తెరపైకి రాములమ్మ పేరు
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే అవకాశం!
- అద్దంకి దయాకర్‌కు ఎట్టకేలకు దక్కిన చాన్స్
- శంకర్‌నాయక్‌కు సీనియర్ నేతలందరి మద్దతు
- అంతా సీఎం రేవంత్‌రెడ్డి సూచించిన వారే!



హైదరాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠకు తెర పడింది. అయితే అనూహ్యంగా పార్టీ ఫైర్ బ్రాండ్ విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, సుదీర్ఘకాలంగా డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కేతావత్ శంకర్‌నాయక్, మాజీ ఎంపీ విజయశాంతి పేర్లను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఈ మేరకు ప్రతిపాదనను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ (సంస్థాగత వ్యవహారాలు) ప్రకటించారు. మొత్తం ఐదు సీట్లకు ఎన్నికలు జరుగుతుండగా.. పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని బట్టి నాలుగు సీట్లలో పోటీ చేస్తున్న కాంగ్రెస్.. అందులో ఒకటి మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మిత్రధర్మంలో భాగంగా ఆ పార్టీకి ఇచ్చింది. మొత్తంగా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పెద్దపీట వేసింది. ఎస్సీ, ఎస్టీతోపాటు ఒక మహిళకు అవకాశం కల్పించింది.

### రేవంత్‌రెడ్డి సూచించిన అభ్యర్థులకే!

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా తనకు కావాల్సిన వారికి దక్కించుకున్నారని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. అద్దంకి దయాకర్‌కు సరైన సమయంలో అవకాశం కల్పిస్తామని రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రస్తావించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన వ్యూహాత్మకంగా వ్యవహరించారని అంటున్నారు. వాస్తవానికి అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయమే ఢిల్లీకి రావాల్సి ఉంది. అయితే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అందుబాటులో లేకపోవడంతో చివరి నిమిషంలో వారు పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లోనే అభ్యర్థుల ఖరారుకు సంబంధించిన చర్చలు జరిపారు. ఆ మేరకే కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాగా, ఈ దఫా ఓసీలకు సీటు కేటాయించొద్దని అధిష్ఠానం నిర్ణయించడంతో ఎమ్మెల్సీ సీటుపై ఆశలు పెట్టుకున్న ప్రస్తుత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నిరాశ ఎదురైంది. ఆయనతోపాటు రేసులో చివరిదాకా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీనియర్ నేత జెట్టి కుసుమ్‌కుమార్‌కూ నిరాశే ఎదురైంది.

### ఎట్టకేలకు అద్దంకికి అవకాశం..

తెలంగాణ ఏర్పడిన దగ్గర్నుంచీ అద్దంకి దయాకర్‌ను ఊరిస్తూ వస్తున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం.. ఎట్టకేలకు దక్కనుంది. 2014, 2018 ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దయాకర్ స్వల్ప తేడాతో ఓడిపోయారు. 2023 ఎన్నికల్లో తుంగతుర్తి సీటును మందుల సామేలుకు ఇచ్చిన అధిష్ఠానం.. అద్దంకికి ఎమ్మెల్సీ సీటు హామీ ఇచ్చింది. ఇటీవల రెండు సీట్లకు జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును తొలుత అద్దంకి దయాకర్‌కు ఖరారు చేసినా.. చివరి క్షణంలో అభ్యర్థిని మార్చేసింది. ఈ దఫా ఎమ్మెల్సీ సీటు కూడా చివరి వరకూ సస్పెన్స్‌గానే నిలిచింది. ఈ సీటును మాదిగకు కేటాయించాలా.. లేక మాలకు కేటాయించాలా అన్న తర్జన భర్జన నడిచింది. ఒక దశలో మాదిగ, మాల సామాజిక వర్గాలకు చెరోటి కేటాయించాలన్న అంశంపైనా చర్చ నడిచింది. అయితే సీపీఐకి ఒక సీటు కేటాయించడంతో రెండు సామాజిక వర్గాల్లో ఒక దానికే సీటు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆదివారం సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌తో ఫోన్ ద్వారా చర్చలు జరిపిన అధిష్ఠానం.. చివరికి అద్దంకి దయాకర్ పేరును ఖరారు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతోనే అద్దంకి దయాకర్‌కు అభ్యర్థిత్వం లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన దయాకర్ అద్దంకి దయాకర్ విద్యార్థి దశ నుంచి సామాజిక, విద్యార్థి ఉద్యమాల్లో పనిచేశారు.

### అధిష్ఠానం ఆశీర్వాదంతో విజయశాంతి

తొలుత వెండితెరపై, ఆ తర్వాత రాజకీయాల్లోనూ ఫైర్‌బ్రాండ్‌గా కొనసాగిన విజయశాంతి.. ఎమ్మెల్సీ అభ్యర్థుల రేసులో అనూహ్యంగా తెరపైకి వచ్చారు. ఇటీవల ఆమె అధిష్ఠానం పెద్దలను కలిసి తన అభ్యర్థిత్వం కోసం ప్రయత్నాలు చేసుకున్నారు. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సోనియా సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన విజయశాంతి.. 2018 ఎన్నికల తర్వాత బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీ రాజకీయాల్లో ఇమడలేక 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఆమె చేరే సమయంలోనే పార్టీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్సీ సీటు ఇస్తామని అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే హామీ ఇచ్చారు. అధిష్ఠానాన్ని కలిసిన విజయశాంతి ఈ హామీని గుర్తు చేసినట్లు చెబుతున్నారు. ఈ హామీతోపాటు బీసీ మహిళ కోటాలో విజయశాంతిని అభ్యర్థిగా అధిష్ఠానం నిర్ణయించింది.

### సామాన్య కార్యకర్త నుంచి ఎదిగిన శంకర్‌నాయక్

కేతావత్ శంకర్‌నాయక్.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగారు. ప్రస్తుతం నల్లగొండ డీసీసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్‌నాయక్.. జానారెడ్డికి సన్నిహితుడిగా పేరుంది. దీనికితోడు టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి ఉత్తమ్ ఆయన

మిగతా 2లో..

### నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు


ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఇప్పటి దాకా 4 నామినేషన్లు దాఖలైనా.. వాటిలో ఒక్కటీ ప్రధాన పార్టీల నుంచి వచ్చినవి కావు. ఈ నామినేషన్లు.. స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడం లాంఛనమే. కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు అభ్యర్థులను ప్రతిపాదించేంత సంఖ్యలో ఎమ్మెల్యేలు లేకపోవడంతో ఆ రెండు పార్టీలూ తమ అభ్యర్థులను రంగంలోకి దింపే అవకాశం లేదు. బీజేపీ.. తన అభ్యర్థిని రంగంలోకి దించాలంటే బీఆర్ఎస్ మద్దతు తీసుకోవడం ఒక్కటే మార్గం. అయితే బీఆర్ఎస్ మద్దతు తీసుకునే ప్రసక్తే ఉండదంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. ఇక ఎంఐఎం తన అభ్యర్థిని రంగంలోకి దింపాలంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఒకరి మద్దతు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ముగ్గురు అభ్యర్థులను ప్రకటించి, ఒకటి సీపీఐకి ఇవ్వడంతో ఆ పార్టీ మద్దతు ఎంఐఎంకు లభించే అవకాశం లేదు.



## సీసీ రోడ్డు పనులకి శంఖుస్థాపన చేసిన భువనగిరి ఎంపీ, నకిరేకల్ ఎమ్మెల్యే

చిట్యాల, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు కలిసి 11 వ వార్డులో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాటం వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మి నర్సింహ, ఆంజనేయ దేవస్థానం మాజీ ఛైర్మన్ గోలి గణేష్, గుడిపాటి లక్ష్మీ నరసింహ, నీలకంఠం లింగస్వామి, బట్టు ఐలేశ్, అంతటి నరసింహ, సత్తి రెడ్డి, గోపాగోని నర్సింహ్మ, ఏర్పుల నర్సింహ, జెల్లా నర్సింహ, తెలుసురి శ్రీకాంత్, మైల మధు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎమ్మెల్సీగా నెల్లికంటి సత్యం




హైదరాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): శాసనమండలి ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం పేరు ఖారారైంది. ఈమేరకు హైదరాబాద్ మఖ్దూంభవన్‌లో ఆదివారం జరిగిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. నెల్లికంటి సత్యం సోమవారం ఉదయం 10.00 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెల్లికంటి సత్యం నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా వున్నారు.

### కాంగ్రెస్‌కు ధన్యవాదాలు

స్నేహధర్మాన్ని పాటిస్తూ ఎం.ఎల్.ఎ. కోటాలో శాసనమండలికి జరుగుతున్న ఎన్నికలలో ఒక స్థానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి కేటాయించిన కాంగ్రెస్ పార్టీకి సిపిఐ రాష్ట్ర సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గత శాసనసభ ఎన్నికల సమయంలో చేసుకున్న అవగాహన మేరకు తమకు స్థానాన్ని ఇచ్చినందుకు ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నాటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు బి. మహేశ్‌కుమార్ గౌడ్, నీటి పారుదల శాఖా మాత్యులు ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు, ఇందుకు సహకరించిన రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు.

భవిష్యత్‌లో కూడా రాష్ట్రంలో మతతత్వశక్తులను అడ్డుకునేందుకు మరింత ఐక్యతతో పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాము.



## సహాయక చర్యల్లో పురోగతి

**ఎస్ఎల్‌బిసి ఘటనలో 16 రోజుల తరువాత ఓ మృతదేహం**

**వెలికితీత ఇంజనీర్ గుర్‌ప్రీత్ సింగ్‌గా గుర్తింపు**

**కుళ్లిపోయిన స్థితిలో లభ్యం నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలింపు,**

**ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహణ**

హైదరాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): ఎస్ఎల్‌బిసి సొరంగంలో సస్పెన్స్‌కు ఆదివారం సాయంత్రం తెరపడిం ది. డి2 ప్రాంతంలో ఆదివారం ఉదయం రెస్క్యూ బృం దాలు మృతదేహం ఆనవాళ్లను గుర్తించి తవ్వకాలు జరుపగా కుళ్లినస్థితిలో ఒక మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్‌ది గుర్తించినట్టు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. మృతుడు రాబిన్స్ ఇండియా కంపెనీ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్టు వెల్లడించారు. వైద్య పరీక్షల అనంతరం ప్రత్యేక అంబులెన్స్‌లో మృతుడి స్వస్థలానికి తరలించనున్నట్టు తెలిపారు. పంజాబ్ రాష్ట్రానికి చెందిన గురుప్రీత్ సింగ్ స్వగ్రామం చీమకలాన్ కాగా తరణ్ తరణ్ జిల్లాకు చెందినవాడు. ఆయన దోమలపెంట వద్ద జరుగుతున్న ఎస్ఎస్‌బిసి 1లో రాబిన్‌సన్ ఇండియా కంపెనీలో టన్నెల్ బోరింగ్ మిషన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఎస్ఎల్‌బిసి ఘటనకు ఆదివారానికి 16 రోజులు పూర్తయింది. ఆదివారం సొరంగం వద్ద సస్పెన్స్ కొనసాగుతుండడం అధికార యం త్రాంగం, రెస్క్యూ బృందాల ప్రతినిధులు ఈ అంశంపై గప్‌చుప్‌గా వ్యవహరిస్తుండడం, అసలు టన్నెల్‌లో ఏం జరుగుతుందో అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. ఎట్టకేలకు ఒక మృతదేహం బయటపడడంతో సందిగ్ధతకు తెరపడింది. టన్నెల్‌లో చిక్కుకున్న మిగతా ఏడుగురి మృతదేహాల కోసం అన్వేషణ యధావిధిగా కొనసాగుతోంది.

### నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి మృతదేహం

ఎస్ఎల్‌బిసి టన్నెల్లో తవ్వకాల్లో ఆదివారం సాయంత్రం బయటపడిన మృతదేహాన్ని అంబులెన్స్ సహాయంతో నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ వెంట జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆర్‌డిఓ మాధవి జిల్లా ఆసుపత్రి వరకు వెంట వచ్చారు.

## ఎమ్మెల్సీగా కేతావత్ శంకర్ నాయక్



నల్లగొండ జిల్లా బ్యూరో మార్చి 9 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లి కార్జున కార్గే, తెలంగాణ రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ అభ్యర్థు లను ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అద్దంకి దయాకర్ శంకర నాయక్. హైదరా బాదుకు చెందిన విజయశాంతి లను ప్రకటిస్తూ ప్రకటన విడుదల చేశారు.

### శంకర్ నాయక్ బయోడేటా

కేశవ శంకర్ నాయక్ తండ్రి పేరు వీరా నాయక్, 15 ఏప్రిల్ 1972లో పుట్టాడు. హిందూ మతం, ఎస్టీ కాస్ట్ సబ్ కాస్ట్ లంబాడా, వృత్తి వ్యవసాయం, అడ్రస్ కేతావత్ తండా, దళావత్పూర్ పోస్ట్, దామరచర్ల మండలం నల్లగొండ జిల్లా. శ్వేతావాత్ శంకర్ నాయక్ 1998 నుండి 2001 వరకు దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా 2006 నుండి 2011 వరకు దామరచర్ల ఎంపీపీగా, 2014 నుండి 2019 వరకు దామరచర్ల జడ్పిటిసి గా, 2016 నుండి 2019 వరకు మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గా, 2019 నుండి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు.

## బిసిల హక్కులను కాలరాయడమే
# బిఆర్ఎస్, బిజెపి లక్ష్యం

- కులగణన నచ్చని వారే సర్వేపై విమర్శలు చేస్తున్నారు
- బిసి రిజర్వేషన్ల కత్తి ప్రధాని మోడీ మెడకు చుట్టుకుంటుందని ఆ పార్టీ నేతల్లో గుబులు ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నేతన్నలకు రూ.1.30 కోట్ల చీరలు నేసే ఆర్డర్లు
- మార్కండేయ భవన నిర్మాణానికి రూ.కోటి
- పద్మశాలీ మహాసభలో సిఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని నరేంద్ర మోడీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతలు భయపడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తప్పు ఎక్క డ జరిగిందో నిరూపించమంటే ఎవరూ ముందుకు రావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. లక్షమంది ఎన్యూమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన సర్వే నిర్వహించి బీసీల సంఖ్య 56.33 శాతంగా తేల్చామని, అయితే సర్వే తప్పులతడక అని కొం దరు విమర్శిస్తున్నారని,సర్వేలో ఉన్న తప్పేంటో చూపించమంటే అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ తోక ముడిచాయని రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన నచ్చని వారే సర్వేపై విమర్శలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం అఖిల భారత 8వ పద్మశాలీల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి చూపిస్తామన్నారు.

తమ లెక్కలపై బీఆర్ఎస్ బీజేపీలు విమర్శలు చేయడం కాదని ఎక్కడ తప్పులు ఉన్నాయో చూపించాలని అసెంబ్లీలో సవాల్ విసిరితే తోకముడిచారన్నారు. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధమైతే అది కేంద్రంలో నరేంద్ర మోడీ మెడ మీద కత్తిలా మారుతుందని, అందుకే బీఆర్ఎస్, బీజేపీ కలిసి తొండి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీల హక్కులను కాలరాయడమే బీఆర్ఎస్, బీజేపీ లక్ష్యమని మండిపడ్డారు. చివరగా 1939లో కుల గణన జరిగిందని, మళ్లీ ఇప్పటి వరకు జరగలేదని గుర్తు చేశారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ ఈ యాత్రలో దేశంలోని బలహీన వర్గాల కష్టాలను చూశారని..

అందుకే కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్ గాంధీ ఆశయమని తెలిపారు. అధికారంలోకి వస్తే బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానికి మొదటి పునాది రాయి తెలంగాణలో పడిందని అన్నారు. పద్మశాలీలు త్యాగంలో ముందుంటారని, కొండా లక్ష్మణ్ బాపుజీ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ తెలంగాణ కోసం పదవి త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం నిలబడ్డాడని గుర్తు చేశారు. ఓ వ్యక్తి తెలంగాణ కోసం పార్టీ పెడితే ఆయనకు

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## కలక్టరేట్ వద్ద జరిగే పాడి రైతుల ధర్నాను విజయవంతం చేయాలి

**వలిగొండ, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 11న భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంముందు పాడి రైతులు నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెల్వర్తి, సుంకిశాల, గోలీగూడెం, పులిగిల్ల గ్రామాలలోని పాడి రైతులను కలిసి ఈ నెల 11 నిర్వహించనున్న ధర్నాకు ఈ ప్రాంతం నుండి పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి మదర్ డైరీ ఆస్తులను అమ్మవద్దని, ప్రభుత్వం పాడి తైతులకు ప్రత్యేక గ్రాంట్ ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, కొండే కిష్టయ్య , కలుకూరు ముత్యాలు, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్లు బూడిది పాపయ్య, ఈ బూడిది లక్ష్మయ్య,తుమ్మలసత్యనారాయణరెడ్డి, కొలను ఆదిరెడ్డి, పార్వతం శ్రీశైలం, అశోక్, ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంహానికి 50 కేజీల బియ్యం అందజేత

**మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి సెంథిన ఇటీవల ఇందిరాల నర్సయ్య అకాల మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ- నాన్న ఫౌండేషన్ సభ్యులు ఆదివారం నాడు ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించారు అనంతరం ఆ సంస్థ నుంచి 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మెన్ యాస నర్సిరెడ్డి, సభ్యులు పులుగు వెంకట్ రెడ్డి,



బండ యాదగిరి, పబ్బు హనుమయ్య, మిడిదొడ్డి బిక్షం, మద్రిపెల్లి ఉప్పలయ్య, బొడిగే మత్స్య గిరి, కొంపల్లి అంజయ్య, ముక్కముల రవి, కొంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పరీక్షా ఫలితాలు నిలిపివేయాలి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు అన్ని రకాల పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తప్పకుండా అమలు చేస్తామని నిండు సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, గ్రూప్ టు డీఎస్సీ ఉద్యోగ పరీక్ష ఫలితాలను ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే ఫలితాలను వెల్లడించాలన్నారు. ఈ నెల 12న అసెంబ్లీ సమావేశాలు జరిపి వర్గీకరణ చట్ట బద్ధత కోసం తీర్మానం చేసి పార్లమెంటుకు బిల్లు పంపుతామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత రాకముందే ఉద్యోగ నియమాకాలు చేపడితే ఎస్సీలో మాదిగలు మాదిగ ఉపకులాలు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు మాత్రమే ఉందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించి గౌరవించారని అన్నారు. ఉద్యోగాల నియామ కాలు ఫలితాలు వెల్లడింపులు ఆపాలని డిమాండ్ చేశారు .

## శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి అనుగ్రహముతో గ్రామ ప్రజలు, సుఖ సంతోషాలతో ఉండాలి

**ప్రతి ఒక్కరు తిరుమలనాథ స్వామి అనుగ్రహం పొందాలి.**

**దైవ చింతనతో మానసిక ప్రశాంతత..**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
తిరుమలనాథ స్వామి అనుగ్రహముతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. దైవ





చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఏల్లపుడు ఉంటాయి అన్ని ఆయన అన్నారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యంతో ఉండేలా దేవుని ఆశీస్సులు ఉండాలని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. అనంతరం రూ. 05 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- లైన్స్ క్లబ్ వైద్య సేవలు అభినందనీయం.
- లైన్స్ క్లబ్ సేవలు నేడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నాయి.
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన లయన్స్ క్లబ్ సేవలు నేడు గ్రామీణా ప్రాంతాల్లో విస్తరించి వైద్య సేవలు అందించడంలో ఎంతో కృషి చేస్తున్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యా పేట లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో శాలిగౌరారం గ్రామ పంచాయితీ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కంటి వైద్య శిబిరంను ప్రారంభించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు వైద్య సేవలే పరిమితం కాకుండా ప్రజలకు, విద్యార్థులకు, మహిళలకు సంబధించిన సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

వివిధ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నరన్నారు. లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శాలిగౌరారం ప్రాజెక్ట్ అభివృద్ధికి, రోడ్ల మరమ్మత్తులకు, అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కలిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ వైద్య శిబిరం లో దాదాపు 300 మందికి కంటి పరీక్షలు చేసి మందులు, అద్దాలు పంపిణి చేశారు. 50 మందికి ఆపరేషన్ చేయడానికి గుర్తించి మొదటి విడతగా 20 మందిని ఆపరేషన్ చేయడానికి సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మెన్,సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వుప్పల రాజేంద్రప్రసాద్,క్లబ్ రీజన్ ఛైర్మెన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జోన్ ఛైర్మెన్ రవీందర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మెన్, దాత చాడ రమేష్ చందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నరిగే నర్సింహా, క్లబ్ పాస్ట్ జోన్ ఛైర్మెన్లు దేవరశెట్టి శ్రీనివాస్, ఎర్ర శంభు లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, పాస్ట్ ప్రసిడెంట్ మారం వేణుగోపాల్ రెడ్డి,క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి డెంకల సత్యనారాయణ, మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ బిక్షం,సభ్యులు సీఎం రెడ్డి, రామడుగు వెంకటరామ శర్మ,నిమ్మల వీరస్వామి, మురారిశెట్టి కరుణాకర్,జోగు శ్రీనివాస్, గండూరి విజయ,కప్పల శ్రీకాంత్, గుండు పరమేష్,కంటి ఆసుపత్రి ఇంచార్జ్ బాణాల వీరేంద్రాచారి, కంటి డాక్టర్ బంగారు స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే తన ముందున్న లక్ష్యం

**కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంబించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**నాంపల్లి మార్చి 9 న్యూస్ (వార్త వేదిక సూర్యా):**
పేద ప్రజలకు సేవ చేయడమే తన ముందున్న లక్ష్యం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో వుండే పేదలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపాడు. మునుగోడు నియోజకవర్గం పరిధిలో మునుగోడు, చండూరు మండలాల్లో ఇప్పటి కే ఉచిత కంటి వైద్య తో పాటు, కంటి అద్దాలు, శాస్త్ర చికిత్సలు అందించినట్లు తేలిపాడు. మిగతా మండలాల్లో త్వరలో శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపాడు. కంటి వైద్య శిబిరనీకి



వచ్చే రోగులకు బస్ , బోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపాడు.

ఈ ఒక్క రోజు మాత్రమే కాకుండా విడుతల వారీగా మండలం లో 6 సార్లు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపాడు. రానున్న రోజుల్లో ఉచిత మెడికల్ క్యాంప్‌లు పెట్టనున్నట్లు తెలిపాడు.

ప్రతి గ్రామం నుంచి వందలాది మంది ఈ శిబిరానికి రావ డానికి కృషి చేసిన యూత్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులను అయన అభిందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పానగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, కొమ్ము బిక్షం, నేతాళ్ళ కొండల్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాత్తాద శ్రీవైష్ణవుల ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవం

**- మహిళలకు ఘనంగా సత్కారం**

**హైదారాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి ప్రథమ వార్షికోత్సవంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం 10-30 గం. ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది మొదటగా వార్షికోత్సవ స్వాగత వచనాలు సేవాసమితి అధ్యక్షులు బోధనం. పరాంకుశం చేయగా కార్యదర్శి వార్షిక నివేదిక తిరునగరి నరసింహం 2023 అక్టోబర్ నుండి ఇప్పటివరకు నిర్వహించిన సేవా కార్యక్రమాల వివరాలు మరియు 3 ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వాహణ వివరాలు సమర్పించారు.. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచవరం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగిస్తూ సేవాసమితి కార్యక్రమాల ప్రాశస్త్యానికి అభినందిస్తూ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించి శక్తిస్వరూపిణి అయినా స్త్రీ మూర్తులందరిని సముచితరీతిన సత్కరించడం అభినందనీయం అన్నారు, విశిష్ట అతిథిగా మల్లికార్జున రెడ్డి పాల్గొని సనాతన ధర్మ వైభవ ప్రభావాలను స్త్రీ మూర్తులు, ఔన్నత్యాన్ని, విశ్వామిత్రుడు సుప్రభాతం లో కౌసల్యా సప్రజా రామ అని స్తుతించడం, యత్ర నార్యస్తు పూజ్యంతే ఎక్కడైతే స్త్రీలు పూజింప బడతారో అక్కడ దేవతలు నడయాడు తారని, ఎక్కడ అవమానింప బడతారో అక్కడ పనులు నిష్పలమవుతాయని, ఆకాశంలో సగం అవనిలో సగం అన్నింటా సగం ఒకనాటి మాట నేడు అన్నింటిలో తానై తానే అన్నీ అయి అంతరిక్షంలో సైన్యంలో అర్థిక సామాజిక రాజకీయ విద్యా వైజ్ఞానిక సాంకేతిక రంగాల్లో ఒకటేమిటి




అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అండగా నిలవడం అపూర్వం స్త్రీ అనంతం అని తెలిపారు.

అనంతరం శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి మహిళా సభ్యులను 25 గురిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పట్లూర. వెంకటేశ్వర్లు, దాశరథి వెంకట రమణ, పరాంకుశం లక్ష్మణ స్వామి, రామానుజం యాదగిరి, శ్రీరంగం పాండురంగం, రేబల్లి శ్రీకాంత్, శశి ప్రభ, అనురాధ, లక్ష్మి ప్రసన్న, బోధనం రమ, సరిత సునిత, సునంద డా.రూప రమాదేవి రంగనాథం ఆనందం తిరునగరి నరసింహం తదితరులు పాల్గొన్నారు బి.డి.యల్. కాలనీ సంక్షేమ సంఘ భవనం భాగ్యలత వనస్థలిపురం నందు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కాలనీ కార్యదర్శి అచ్చయ్య బాబు, యాదగిరి, బాల్ సిద్ధులు లింగం సేవాసమితి చిత్తశుద్ధిని కొనియాడారు శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీ వైష్ణవ సేవాసమితి కళ్యాణ వేదిక ద్వారా ఇప్పటి వరకు సుమారు 80 వివరాలు కావడం చాలా గొప్ప విషయమని అన్నారు.

## ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు

**పార్టీకి, పార్టీ శ్రేణులకు రుణపడి ఉంటా : కేతావత్ శంకర్ నాయక్**

**నల్లగొండ జిల్లా బ్యూరో.మార్చి 9, (వార్త వేదిక సూర్య):**
ఎమ్మెల్యే కోటాలో తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ , పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,రాష్ట్ర భారీ, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపీలు రఘువీర్ రెడ్డి, శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల అందరికీ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మా నాన్నగారు కూడా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రెండుసార్లు సర్పంచ్ గా పని చేశాడని వివరించారు. తాను గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఎంపీపీగా, జెడ్పిటిసిగా, గత ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా తనకు అవకాశం



కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, పార్టీ శ్రేణులందరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు



## మృతుడి కుటుంబానికి మిత్రుల సహాయం

**వలిగొండ, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుడితో కలిసి చదువుకున్న 1999- 2000 సంవత్సరం మిత్రులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 61 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం పాషా, ఎడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసుల సంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, గోపగాని వెంకటేష్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఖరారు..

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థిత్వానికి మద్దతుగా నిలిచారు. పార్టీలో 30ఏళ్ల సీనియారిటీ ఉండడం కూడా శంకర్‌నాయక్‌కు కలిసొచ్చింది. శంకర్‌నాయక్ స్వగ్రామం నల్లగొండ జిల్లాలోని కేతావత్ తండా. డిగ్రీ పూర్తయిన వెంటనే యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించిన శంకర్‌నాయక్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. సొంత మండలం దామరచర్ల నుంచి రెండు పర్యాయాలు జడ్పీటీసీ సభ్యుడిగా, ఒక పర్యాయం ఎంపీపీగా ఎన్నికయ్యారు. మూడు పర్యాయాలూ జనరల్ స్థానం నుంచే శంకర్‌నాయక్ ఎన్నికవడం రాజకీయాల్లో అప్పట్లో విశేషంగా చెప్పుకొన్నారు.

## బిసిల హక్కులను కాలరాయడమే బిఆర్ఎస్, బిజెపి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సొంత కుటుంబ సభ్యులే మద్దతు ఇవ్వలేదని, అలాంటిది ఆ పార్టీకి కొండా లక్ష్మణ్ బాపుజీ సపోర్ట్ చేశారని అన్నారు. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు కొండా లక్ష్మణ్ బాపుజీకి సరైన గౌరవం ఇవ్వలేదని, చివరకు ఆయన చనిపోతే కూడా మాజీ సీఎం కేసీఆర్ చూసేందుకు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే టైగర్ నరేంద్రను ధృతరాష్ట్ర కౌగిలిలో ఖతం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక టెక్స్ టైల్ వర్శిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపుజీ పేరు పెట్టి ఆయనను గౌరవించామని తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## మహిళ దినోత్సవంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మహిళలు అని రంగాల్లో రాణించాలని ఈ మేరకు ఆ కాశీ విశ్వేశ్వరుడు ఆశీర్వదించాలని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాశీ యాత్రలో ఉన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఉత్తరప్రదేశ్ అయోధ్యలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. మహిళలందరూ కలిసికట్టుగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కష్టపడినప్పుడే తప్పక ఫలితాలు సాధించవచ్చని, ఈ ఆలోచనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

## కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఐటీఎం యూనివర్సిటీ మెగా కన్సల్టెన్సీ మీట్

ఎల్ బి నగర్,మార్చ్ 09(వార్త వేదిక సూర్య): మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో ఉన్న ఐటీఎం యూనివర్సిటీలో అడ్మిషన్స్ జరుగుతున్నాయని విద్యార్థులు అందుబాటులో ఫిజులు ఉన్నాయని సౌత్ ఇండియా




డైరెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. అడ్మిషన్స్ కొరకు కన్సల్టెన్సీ వారితో సౌత్ ఇండియా అడ్మిషన్స్ యూనివర్సిటీ వివరాలు, క్యాంపస్ యొక్క ప్లేస్ మెంట్స్,తదితర విషయాల గురించి కొత్తపేటలో జరిగిన సమావేశంలో వివరించారు. సమావేశం లో పాల్గొని కన్సల్టెన్సీ వారు విజయవంతం చేసారు.

## అత్తాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి కొమురయ్య అన్నారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని



అన్నారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే సుధాకర్, ఆర్ రాజశేఖర్, విజయ్ కుమార్, జయానంద రెడ్డి, రావుల జగన్, రాజు పైల్వాన్, వెంకటరెడ్డి, శశికాంత్ శర్మ, మహిళా నాయకులు ఉమా, అమృత, అనురాధ, సరిత రెడ్డి, కృష్ణవేణి, గాయత్రి, స్వప్న రెడ్డి, ఉమా, అర్చన, సీమ, ముఖేష్, బాలకృష్ణ, రాము, అనిల్, శేఖర్, విజయ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మణికొండ కోటర్స్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్ జొన్నాడ లక్ష్మయ్య, అధ్యక్షులు ఈర్లపల్లి ధనేశ్వర్, ప్రధాన కార్యదర్శి మామిడి భాస్కర్ రెడ్డి, కోశాధికారి ఎన్ కేశవ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కే శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీరామ్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆర్ మోహన్ కృష్ణ, ఆర్ మల్లేష్, ఈ జ్ఞానేశ్వర్, సంస్కృతిక కార్యదర్శి కే శంకర్, సహాయ కార్యదర్శి ఆర్ వినోద్ సింగ్, ఉప కోశాధికారి టి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి వెంకట్ చారి, ఎం మహేష్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు జి వినోద్, కె రాము, సలహాదారులు జి హనుమంతరావు, ఈ పాండు, ఈ వెంకటరెడ్డి, టి మధు, జి శ్రీనివాస్లు ఎన్నికయ్యారు.

## క్రీడాకారులకు బహుమతులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ యువనాయకుడు కార్తీక్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఉత్సాహాన్ని కలిగిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గత ఫిబ్రవరి 17వ తేదీన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మణికొండ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద మంగళారంలో స్పాట్ క్రికెట్ గ్రౌండ్లో కేసీఆర్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ లో నిర్వహించారు. అందులో భాగంగా మార్చి 1వ తేదీన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చివరి మ్యాచ్ ఆడారు. ఈ మేరకు గెలుపొందిన వారికి కార్తీక్ రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు.

కేసీఆర్ క్రికెట్ ట్రోఫీలో మొదటి స్థానం కైవసం చేసుకున్న ఆల్ఫా 11 టీం శ్రీకాంత్ కు రూ.75 వేలు, రెండవ స్థానం రూ.50 వేలు, ఆరోలియా అవేంజర్స్ టీం అజయ్ కి, జై హనుమాన్ 11 టీంకి మూడవ స్థానం రూ.25 వేలు, రమేష్ తో పాటు సిరీస్ ప్రథమ ఆటగానిగా దీపక్ సింగ్, బ్యాట్స్ మ్యాన్ గా రమేష్ సింగ్ సాధించారని అట్లాగే ఆల్ఫా 11 టీం వారిలో బెస్ట్ బౌలర్ మనోజ్ కాగా, బెస్ట్ ఫీల్డర్ రఘులకు, బీఆర్ఎస్




పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, రామసుబ్బా రెడ్డి, మాల్యాద్రి నాయుడు, యాలాల కిరణ్, శ్రీనాథ్, భానుచందర్, సుమనళిని, కందాడ ప్రవీణ్, కృపాకర్, మహేందర్, రమణ మూర్తి, హుసేన్, తిరుపతి, సాగర్, మోనిష్, బిందు, అనుషా, అన్షు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విఫలం

### రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ సన్ సిటీ పద్మశ్రీ హిల్స్ కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు రోడ్డెక్కి ధర్నా చేపట్టడంతో ఆయన వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరిన పట్టించుకోకపోవడం బాధాకర మన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. సమ స్యను పరిష్కరించని ఎడల ప్రజల



తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేషన్ పార్టీ అధ్యక్షులు మహేష్ యాదవ్, నిరుడు శేఖర్ ముదిరాజ్, నరేష్, గోపి, నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పవన్, సాయి, రాజు, లంకల సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అనంత్ డైమండ్స్ సత్కారం

### "ఏకం - కలెక్షన్స్" ఆవిష్కరణ

హైదరాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని, అనంత్ డైమండ్స్ అధినేత జాస్తి వెంకట్ భాను ప్రకాష్, విష్ణు ప్రియ, విశిష్ట మహిళామణులతో కలసి, స్త్రీ వ్యక్తిత్వానికి నివాళిగా తమ సరికొత్త మహిళల ప్రత్యేక "ఏకం - కలెక్షన్స్"ను ఆవిష్కరించి, అనంతరం మహిళలను సత్కరించారు.

ఈ సందర్భంగా అనంత్ డైమండ్స్ డైరెక్టర్ విష్ణుప్రియ మాట్లాడుతూ, "ఏకం– కలెక్షన్స్" అనేది స్త్రీ యొక్క సారాంశ వేడుక. ఇది ప్రతి స్త్రీకి ప్రత్యేకమైనది, అరుదైనది, కాలాతీతమైనది అనే మా నమ్మకానికి ప్రతిబింబం. ఈ సేకరణతో, వారి బలం, అందం, వ్యక్తిత్వాన్ని గౌరవించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి మహిళా ఒక రత్నం వలె ప్రత్యేకమైనది, వజ్రం వలె విలువైనది అనేది అనంత్ డైమండ్స్ వారి నమ్మకం అన్నారు. "ఏకం - కలెక్షన్స్" సేకరణ అనేది స్త్రీత్వం మూర్తీభవించే గాంభీర్యం, వారసత్వం యొక్క వేడుకని పేర్కొన్నారు. అసమానమైన ఖచ్చితత్వంతో, అత్యుత్తమ నాణ్యతతో రూపొందించబడిన ఏకం కలెక్షన్



అనంత్ డైమండ్స్ యొక్క ఉన్నత విలువలు, సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. అనంత్ డైమండ్స్ దశాబ్దాలుగా నగల పరిశ్రమలో విశ్వసనీయమైన పేరు, నాణ్యత, నైపుణ్యం, కస్టమర్ అపారమైన నమ్మకంకు దాని నిబద్ధతకు ప్రసిద్ధి చెందిందన్నారు. వారసత్వ వస్తువులను సృష్టించే వారసత్వంతో, అనంత్ డైమండ్స్ లగ్జరీని పునర్నిర్వచించడాన్ని కొనసాగిస్తుంది, సంప్రదాయాన్ని సమకాలీన డిజైన్‌లతో మిళితం చేస్తుందన్నారు.



## చిట్యాలలో కామినేని ఉచిత మెగా వైద్య శిబిరం

చిట్యాల, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): కామినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చిట్యాలలో నిర్వహించడం జరిగిందని కామినేని హాస్పిటల్స్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ బి.యాదగిరి తెలియజేశారు. కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాచం సత్యనారాయణ గుప్తా విచ్చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఈ ఉచిత వైద్య శిబిరంలో వంద మందికి పైగా వైద్య పరీక్షలు కామినేని వైద్య బృందం చే సలహాలు సూచనలు వైద్య సలహాలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి యశ్వంత్ లహరి రితిక నర్సింగ్ డిపార్ట్మెంట్ నుండి ఆద్యప్రదోష్ అక్ష మిరియం వైష్ణవి యమునా ఈసీజీ దీపిక బన్నీ తదితరులు తమ సేవలను ఉచిత వైద్య శిబిరంలో అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని వైద్యపరంగా సంభవించే విపత్తుల నుండి ముందు జాగ్రత్తలు తీసుకొని మేలుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా వేముల శ్రీనివాస్

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం నూతన అధ్యక్షునిగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని వేముల శ్రీనివాస్ వడ్డెర అన్నారు. ఆయనను సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వడ్డెర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను నిత్యం వడ్డెర కులస్తులకు అండగా ఉంటానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి శ్రీనివాస, వినోద్, ప్రధాన కార్యదర్శి గుంజ రాజు, కోశాధికారి రవి, ఆర్గనైజర్ శ్రీను, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సులో మహిళల పాత్ర కీలకం

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మహిళలు సమాజ శ్రేయస్సులో ఎంతో కీలకమని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆరాంఘర్ చౌరస్తా







న్యూ ప్రిన్స్ ప్యాలెస్‌లో తోకల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలు రాణించేందుకు మన వంతుగా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ, అంగన్వాడి, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సంయుక్త పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవం

### డాక్టర్ సుశాంత్ ప్రభాత్ రెడ్డి, రవీందర్ నాథ్ రెడ్డి

హయత్ నగర్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): భాగ్యలతలో అరుణోదయ నగర్ లోని సంయుక్త పిల్లల హాస్పిటల్ ను డాక్టర్ సుశాంత్ ప్రభాత్ రెడ్డి, డాక్టర్ రవీందర్ నాథ్ రెడ్డి చేతుల మీదుగా వేద పండితుల వేదమంత్రోత్సవాలతో ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక వైద్య సౌకర్యాలతో డాక్టర్లు అందుబాటులో 24 గంటల వైద్య సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో హాస్పటల్‌ను ప్రారంభించామని తెలియజేశారు ప్రత్యేకతలు అంబులెన్స్ మరియు ఎమర్జెన్సీ సర్వీస్ సౌకర్యం కలదని వారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ బృందం కుటుంబ సభ్యులు సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిపో టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): మేడిపల్లి పిఎన్టి కాలనీ గణేష్ మండపంలోని ఘనంగా ఉప్పల్ డిపో టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ మందా శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా




డుతూ.. మహిళలందరూ అన్ని రంగాల్లో ఉండాలని ఆకాంక్షించారు అదేవిధంగా మహిళలు అభివృద్ధి చెందాలంటే విద్య, ఉద్యోగ,వ్యాపార రంగాల్లో వారిని మరింతగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు ఆటలు పాటలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప్పల్ డిపో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.వనజ, జాతీయ అవార్డు గ్రహీత ప్రభాకర్ చారి, భాగ్యలక్ష్మి, శ్రీదేవి, సయ్యద్ రూహీ, స్థానిక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కాంగ్రెస్ పాలన

- బి.ఆర్ ఎస్.హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నుండి వాగులోకి వచ్చే నీళ్లకు ఎమ్మెల్యే పూజలా..?
- విలేకరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి



**మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయ కుండా కాలయాపన చేస్తున్నారని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో తన నివాసం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రాష్ట్రంలో బి.ఆర్.ఎస్. కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వచ్చిన నీళ్లకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పూలు చల్లి పూజలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దోసెడు ఇసుక తియ్యనియ్యనని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి నేడు వంగమర్తి నుండి వంద లాది లారీల్లో ఇసుక తరలిపోతున్న కిమ్మనకుండా ఎలా ఉండి పోతున్నావని ఎమ్మెల్యేను రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మోత్కూరులో 40 ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఎక్కడ ఉందో చూపిస్తారా అని సవాల్ విసిరారు. తమకు నచ్చిన నాయకుల వద్ద 30 ఫీట్లు... సామాన్య ప్రజానీకం ఇంటిముందు 40 ఫీట్లు రోడ్డు వెడల్పు చేయించారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హయాంలో ప్రారంభించిన మున్సిపల్ కార్యాలయం పూర్తి చేయించే ఆలోచన ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు.

అదేవిధంగా గాదరి కిషోర్ కుమార్ హయాంలో మోత్కూరు మండల విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇస్తే వాటిని అప్పగించడానికి సామేల్ కారణం ఏంటో చెప్పాలన్నారు.జీత, భత్యాలు లేకుండా విధులు నిర్వహించే విలేకరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే మీతో బి.ఆర్.ఎస్. కూడా సంతోషిస్తుందని అన్నారు తక్షణమే విలేకరుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే ప్రస్తుత మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు చైర్మన్ అయ్యారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే సామేల్ నోటికి ఎంత మాట వస్తే అంత మాట అంటున్నాడని, రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లను తిడితే సహించేది లేదని హెచ్చరించారు తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీ ద్వారా ఎదిగి గిడ్డంగుల చైర్మన్ పదవి ఇచ్చిందని..ఆ పదవి ఇవ్వకపోతే అసలు నీ స్థానం ఎక్కడో నువ్వే ఊహించుకోవాలని ఎమ్మెల్యేను ఉద్దేశించి పేర్కొన్నారు. ప్రజలందరికీ ఇచ్చిన హామీలలో భాగంగా రేషన్ కార్డులు, పెన్షన్లు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.మానాయకుంట-జానకిపురం రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా తాను, తన కుమారుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేసి నేటికీ తాము చేసిన అవినీతి ఏమిటో నిరూపించలేకపోయారన్నారు తాము చైర్మన్ గా ఉన్నప్పుడు సంవత్సరానికి సాధారణ ఖర్చులు 50 వేల నుండి 60 వేలకు మించలేదని, కానీ ప్రస్తుత చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు హయాంలో సంవత్సరానికి 5 లక్షల రూపాయలు ఖర్చుగా చూపిస్తున్నారని ఆరోపించారు. గోధాం ను తాము తయారు చేస్తే రంగులు వేసి మేము చేశామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని విమర్శించారు. పిఎసిఎస్ ను అన్ని రంగాల్లో తాము అభివృద్ధి చేశామని వివరించారు. రైతుల సౌకర్యార్థం తాము 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ హయాంలో కేవలం 3 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని తెలిపారు. తాము లక్ష బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేస్తే కాంగ్రెస్ హయాంలో 5000 నుండి 6000 బస్తాలు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు చీదరించుకుంటున్నారని అన్నారు. బాత్రూములు కట్టి బండలేస్తే 12 లక్షలు అవుతాయా అని, పిఎసిఎస్‌లో జరిగే అవినీతిని ఆధారాలతో సహా బయట పెడతామని హెచ్చరించారు.తాను బ్రతికినంత కాలం బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని రామకృష్ణ రెడ్డి అన్నారు. కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసేదాకా తాను విశ్రమించానని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కోణతం యాకుబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు డాక్టర్ కోక బిక్షం, రాంపాక నాగయ్య, సామ పద్మా రెడ్డి, కొండా సోమల్లు, అన్నందాసు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23,24,25 తేదీలలో ప్రజా సమస్యలపై గ్రామీణ నిరసనలు

**- సీపీఎం నేత బాలరాజు**

**మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు.

ఆదివారం నాడు సిపిఎం పార్టీ మోత్కూరు మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ..గ్రామాలలో




ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలలో భాగంగా ప్రధానంగా రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మురికి కాల్వల నిర్మాణం లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 23,24,25, తేదీలలో గ్రామీణ నిరసనలు, 28 న మండల తహీశీల్దార్ కార్యాలయం ముందు అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయ్యాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, సీఐటీయూ నాయకులు కూరెళ్ళ నర్సింహా, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, సహారా, కందుకూరి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# మజీద్ ఏ నూర్ షెడ్డు నిర్మాణానికి రూ.1,50,000/- విరాళం

**సమాజ సేవలో మరో ముందడుగు ప్రముఖ వ్యాపార వేత్త ఎగమాటి రాంరెడ్డి ఆర్థిక చేయూత**



**మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** సమాజానికి, మత సామరస్యానికి సహాయం చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటానని ప్రముఖ వ్యాపార సామాజిక సేవకులు ఏగమాటి రాంరెడ్డి అన్నారు.

ఆదివారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మజీద్ ఏ నూర్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం మైనార్టీ నాయకులు అడిగిన వెంటనే ఆ షెడ్డు నిర్మాణానికి రూ.. 1.50000 విరాళాన్ని మజీద్ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు సహాయ పడటం మన బాధ్యత , మతాన్ని మించి పోయే మనసత్వమే అసలైన ధర్మమని,మజీద్ కు వచ్చే భక్తులకు తాను ఉపయోగ పడుతానంటే తాను ఎంతో సంతోషపడుతున్నానని అన్నారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి సోమిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అర్థవంతమైన మార్పు రావాలంటే మొదట మనకు ఉన్న దాంట్లో ఏంతో కొంత సహాయం చేయడంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, ఇలాంటి సేవ కార్యక్రమాలలో వ్యాపార వేత్త ఏగమాటి రాంరెడ్డి చేయడంలో ముందు వరుసలో ఉండటం అభినందనీయమని అన్నారు. మహిద్ ఏ నూర్ షెడ్డు నిర్మాణానికి సహకరించిన రాం రెడ్డికి మైనార్టీ మత పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీరుద్దిన్, మైనార్టీ సంఘం నాయకులు మునిరుద్దీన్, ఎం.డి. ఖలీల్, ఎం.డి. షాకి రుద్దీన్, జహంగీర్ జానీ, అమీర్, అబ్బాస్, ఆలిముద్దీన్, ఖయ్యుమ్,షరీఫ్, ఖదీర్, ఇమ్రాన్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.




# ఐద్వా-మండల,పట్టణ కమిటీల ఎన్నిక

**వలిగొండ,మార్చి09(వార్తావేదిక సూర్య):** మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలను అమలు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వలిగొండ మండల మరియు పట్టణ కమిటీలను ఐద్వా జనరల్ బాడీ సమా వేశంలో ప్రకటించారు. మండల కమిటీని 19 మందితో, పట్టణ కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా కర్నాటి మత్స్యరాణి, మండల కార్యదర్శిగా బూడిద మణెమ్మ, ఉపాధ్యక్షు లుగా సిర్పంగి నిర్మల,మెట్టు లక్ష్మమ్మ, భూమి మాధవి లను, సహాయ కార్యదర్శులుగా దుబ్బ లత, శీలం ఇందిర, గర్దాసు నర్మద,కోశాధికారిగా కలుకూరి లక్ష్మమ్మల తోపాటు మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అదే విధంగా పట్టణ కమిటీ అధ్యక్షురాలుగా శీలం ఇందిర, కార్యదర్శుల గర్దాసు నర్మద, ఉపాధ్యక్షులుగా వేముల లలిత, ములుపోజు కవిత,సహాయ కార్యదర్శులుగా కూర మంగమ్మ,అపర్ణ, కోశాధికారిగా ద్యానబోయిన రేణుక లతో పాటు మరో నలుగురు కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మహిళా సమస్యలపై వారిపై జరుగుతున్న అరాచకాలపై, అకృత్యాలపై నిరం తరం పోరాటం సాగిస్తూ, మహిళా హక్కులకై ఉద్యమాలు నిర్మిస్తామని వారన్నారు.



# రామన్నపేటలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ

**రామన్నపేట,మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం విగ్రహ దాత మాజీ ఎంపీటీసీ వనం హర్షిని చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిగిరెడ్డి మల్లారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి, జింకల ప్రభాకర్ ,గంగుల కృష్ణారెడ్డి ,పున్న రమేష్, వనం నరసింహ, గోదాస్ పృథ్వీరాజ్, మేడి రవి చంద్ర, గుత్తా నర్సిరెడ్డి , తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాడుగుల జ్యోతి ,మహమ్మద్ అక్రం, మొహమ్మద్ నాసర్, కేశవ్ దాస్ ,వెంకటేశం, కోట సుధాకర్ ,జల్లా వెంకటేశం, రాయిని రమేష్, ఆముద లక్ష్మణ్ ,వనం సుధాకర్ , బొడ్డు సురేందర్, బొడ్డు శంకరయ్య, కొమ్ముశేఖర్, గొలుసుల ప్రసాద్, మోటి రమేష్, మొహమ్మద్ అజార్, లవరం సాయి, కేశవ్ దాస్, ఉదయ్, బట్టె సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# గట్టు నిఖిల్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, మార్చి 9(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పారిశ్రామికవేత్త గట్టు తేజస్వి నిఖిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామస్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి, మార్చి 9(వార్త వేదిక సూర్య):** భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో సార్ల మైసమ్మ దేవాలయ ఆవరణలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు వారాలయాదిరెడ్డి వారాల నర్సిరెడ్డి



సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా మేకల జంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా నోముల సైదుల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా మేకల భూపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా వంగేటి దామోదర్ రెడ్డి, కోశాధికారిగా జిట్టా సత్యం రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బద్దం భూపాల్ రెడ్డి వారాల సుధాకర్ రెడ్డి, వంగేటి దయాకర్ రెడ్డి ,బద్దం కొండల్ రెడ్డి, యలమ బాల్ రెడ్డి, యలమ సత్తిరెడ్డి, లు ఎన్నికయ్యారు.

# ఘనంగా చక్రస్నానం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 9(వార్త వేదిక సూర్య):** మండలంలోని కనుముక్కల గ్రామంలో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం చక్రస్నాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నిత్యం హెూమం, పూర్ణాహుతి, బలిహరణం, మహా నివేదనం, పుష్పయాగం , తీర్థ ప్రసాద వితరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. బోళ్ల సత్తయ్య కలమ్మ దంపతులచే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



దేవాలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి , నాయకులు భోగ చంద్రశేఖర్, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు , కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, పాక నరసింహ ,నూకల లింగస్వామి, మట్టిపల్లి ఐలయ్య, నవీన్, దిలీప్, లింగస్వామి, అర్చకుడు వంశీకృష్ణమాచార్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 09-03-2025, ఆదివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 63,82,290/-**

**శ్రీ స్వామి వారికి 2832 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,41,600/- |
| ప్రధాన బుకింగ్ | - | 81,200/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 8,600/- |
| బ్రేక్ దర్శనం. | - | 2,72,700/- |
| వ్రతాలు | - | 2,11,700/- |
| వాహన పూజలు | - | 18,400/- |
| VIP దర్శనం | - | 7,80,000/- |
| ప్రచారశాఖ | - | 24,550/- |
| పాతగుట్ట | - | 82,880/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 4,75,500/- |
| యాదఋషి నిలయం | - | 2,28,402/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,03,400/- |
| శివాలయం | - | 11,000/- |
| శాశ్వత పూజలు. | - | 40,000/- |
| పుష్కరణి | - | 2100/- |
| ప్రసాదవిక్రయం | - | 20,89,380/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 77,842/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 9,49,736/- |
| వార్షిక బ్రహ్మోత్సవ్ కళ్యాణ టికెట్ | - | 7,83,000/- |











## మృతుల కుటుంబాలకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత

**ఆత్మకూరు (ఎం)మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన ఎలగందుల బుచ్చమ్మ, ఎలగందుల లక్ష్మమ్మ, ఎలిమినేటి యాదయ్య, ఆరే శంకరయ్య కుటుంబ సభ్యులకు కొప్పుల హరిదీప్ రెడ్డి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహకారం అందించిన మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరే బిక్షపతి, గడ్డం దశరథ,గట్టు శంకర్, ఎండి అజీమ్, కొండపల్లి అబ్బ సాయిలు,మజ్జిగ రాంబాబు, నాతి స్వామి, బూడి ది స్వామి, మజ్జిగ మల్లయ్య, ఎలాగందుల మల్లయ్య, ఎలగందుల లక్ష్మణ్ మల్గా క్రాంతి,ఎండి అహ్మద్, పంజాల రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే బహిరంగ సభ బయలుదేరిన పద్మశాలీలు..

**అడ్డగూడూరు,మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** అడ్డగూడూరు పద్మశాలి సంఘం అధ్యక్షులు కాటబత్తిని గంగేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో జరిగే పద్మశాలి బహిరంగ సభకు బయలుదేరిన అడ్డ గూడూర్ మండల పద్మశాలి నాయకులు. ఈ సందర్భంగా పద్మశాలి అడ్డగూడూరు సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ.. పద్మశాలీల హక్కుల కోసం ఏకతాటిపై వచ్చి పోరాటం చేయవలసిన బాధ్యత ప్రతి



ఒక్క పద్మ శాలి బిడ్డ పై ఉందన్నారు. చట్టసభలో పద్మశాలి గొంతు వినిపించినప్పుడే సమాజంలో పద్మశాలిలకు గుర్తింపు సముచిత స్థానం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున పద్మశాలీలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సత్యం, భాస్కర్, సురేందర్, శ్రీను, శోభన్, సాగర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పొగ మంచుతో వాహనదారులకు ఇక్కట్లు

**మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** చలికాలం ముగిసి 10 రోజులు దాటింది. ఈ 10-12 రోజుల నుంచి నుంచి ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు ఎండలు భగ్గుమంటున్నాయి చలికాలంలో సమయంలో




ఉదయం మంచు వస్తుండేది... ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో మోత్కూరులో దట్టమైన పొగమంచు రావడంతో వాహన దారులు తమ వాహనాలకు లైట్లు వేసుకొని వెళ్తున్నారు. పొగమంచుతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని అధికారులు వాహన దారులకు సూచిస్తున్నారు.


## తెలంగాణ రాష్ట్ర స్థాయి శ్రీ విశ్వావసు నామ ఉగాది పద్య మరియు వచన కవితల పోటీ

**చౌటుప్పల్, మార్చి 09 (వార్తా వేదిక సూర్య):** అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ మరియుశ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో "నేల తల్లిని కాపాడుదాం-సహజ వనరులను సంరక్షించుదాం"అను అంశంపై పద్య మరియు వచన కవితల పోటీని నిర్వహించి విజేతలకు రాచకొండ పురస్కారం తో పాటు నగదు పారితోషికం అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. తమ కవితలను 25 మార్చి 2025 వరకు అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇంటి నెంబర్ 1-19/4 శ్రీ మార్కండేయ నగర్, చౌటుప్పల జిల్లా యాదాద్రి భువనగిరి చిరునామాకు పంపించ గలరు. వివరాలకు 98481 75503ను సంప్రదించగలరు. విజేతలకు శ్రీ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనములో పురస్కారం అందజేయ బడుతున్నట్లు వారు తెలిపారు.

## 20 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

**నల్లగొండ టౌన్, మార్చి 9 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ మండలం దోమలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2004-05 పదవతరగతి బ్యాచ్ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు జగన్ మోహన్ ,నాగయ్య,దామోదర్, యాదయ్య, శోభా రాణి తది తరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులంతా కలిసి తాము చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆనందంగా గడిపారు అప్పటి రోజుల్లోచదువు చెప్పిన గురువులను విద్యార్థులు సన్మానించుకొని గౌరవించుకున్నారు..







# మహా విష్ణువు అలంకరణలో గరుడ సేవలందుకున్న యాదగిరిషుడు

### - హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 09(వార్తా వేదిక సూర్య):** యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము శ్రీ స్వామి వారిని శ్రీ మహావిష్ణువు అలంకారము గరుడ వాహన శేవలో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించారు.



ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ ఎమ్. హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు కలిసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.


**శ్రీ మహావిష్ణువు అలంకారము, గరుడ వాహన సేవ ప్రత్యేకత**

శ్రీ మహా విష్ణువు అనగా సర్వ వ్యాపి అయిన తత్త్వమని, ఆ తత్త్వం అంతటా వ్యాపించి సమస్త జీవుల కర్మ ఫలములను అనుసరించి ఫలితాలను ఇస్తూ సంరక్షించు తత్త్వమే విష్ణు తత్త్వం. వేద స్వరూపుడు అయిన పరమాత్మ వేదాత్మకుడైన గరుడవాహన శేవలో బ్రహ్మోత్సవములలో భక్త కోటికి దర్శనం అందించుట ప్రత్యేకమై ఉన్నది. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో గరుడుడికి పెరియతిరువడి అని పేరు. అనగా గొప్ప దాసుడని అర్థము. స్వామి వారికి దాసుడుగా, సఖుడుగా, వాహనముగా, ఆసనంగా అనేక విధములైన కైంకర్యములు నిర్వహిస్తాడు గరుడుడు. గరుడవాహనారూఢుడైన శ్రీ స్వామి వారి దివ్య దర్శనము వల్ల సర్ప, జ్వరాది బాధలు నశించి, ఆధ్యాత్మిక జ్ఞానం కలుగునని శాస్త్రములు సూచించును.

ఆదివారం సాయంత్రం స్వామి వారి ఆలయములో నిత్య ఆరాధనల అనంతరము చతుస్థానార్చనలు, మండప ఆరాధనలు, మూలమంత్ర జపములు, ద్వార తోరణ పూజలు, దివ్య ప్రబంధ పారాయణాదులు, మహామంత్ర పుష్ప పఠనములు, పురాణ, ఇతిహాస, విజ్ఞాపనలు నిర్వహించారు. అనంతరము దివ్య విమాన రథోత్సవ వేడుకలు శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా నిర్వహించారు. రథాంగ హోమము, రథబలి నిర్వహించారు. శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తుల అలంకార శేవ రథముపై వేంచేపు వేసి భక్తుల దర్శనార్థము ఆలయ తిరువీధులలో అంగరంగ వైభవముగా ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు రథోత్సవ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**శ్రీ స్వామి వారి దివ్య విమాన రథోత్సవ వేడుక ప్రత్యేకత**

బ్రహ్మోత్సవాలలో భక్తకోటి జయజయ ధ్వానముల మధ్య, కోలాటముల మధ్య, రంగు రంగుల విద్యుద్దీపాలంకరణతో అత్యంత వైభవోపేతముగా కళ్యాణ ఉత్సవ మూర్తుల దివ్య విమాన రథోత్సవము నిర్వహింపబడును. రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే అని శాస్త్రం. రథారూఢులైన స్వామిని దర్శించిన జన్మ రాహిత్యం, మనోరథ సిద్ధి అందివ్వగలదని ఈ వేడుక సూచించుచున్నది. సర్వ ఉపనిషత్సారం, సర్వవేదసారం, సర్వ మంత్ర, యంత్ర, తంత్ర స్మృతిసారం, అంతరార్థం కలిగిన ఈ రథోత్సవ వేడుక దర్శించిన సర్వ సంపత్ కరమని, మోక్ష సిద్ధి కలుగునని వేదోక్తమై యున్నది. రథం శరీరం పురుషస్య అంటూ ఈ దేహము



ఒక రథమని, ఇంద్రియములు ఆశ్వములని వాటి పగ్గాలను బిగబట్టి దేహమనే రథాన్ని సుఖమైన మార్గంలో నడిపే వాడుగా జీవుడిని భగవానుడు రక్షిస్తాడని ఈ వేడుకలోని అంతరార్థం.

# రత్నాల వాగు, ఈదుల వాగులపై హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి

### సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి : కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**ఆలేరు, మార్చి 09(వార్తా వేదిక సూర్య):** ఆలేరు పట్టణ పరిధిలోని రత్నాల వాగు,ఈదుల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని,సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరుబాట సందర్భంగా ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈదుల వాగు రత్నాల వాగులను పరిశీలించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంగా ఉన్నటువంటి పట్టణంలో ఆలేరు ౦బహదూర్ పేట మధ్యలో రత్నాల వాగు, ఈదుల వాగులపై లో లెవెల్ కల్వర్టుల వలన వర్షాకాలంలో కొంచెం వరద వచ్చినా ఆలేరు నుండి మోటకొండూరు ఇతర మండలాలకు ప్రయాణం నిలిచిపోతుందని వెంటనే ఈదుల వాగు రత్నాల వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పోరుబాట సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ వర్షాకాలం వస్తే జాతీయ రహదారి తప్ప ఇతర మండలాలతో సంబంధాలు లేకుండా వరద దిగ్బంధనంలో పట్టణం ఉంటుందని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి సమస్యను పరిష్కరించాలని అన్నారు.

అనంతరం పట్టణంలో గత మూడు సంవత్సరాల క్రితం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపడుతున్న సమీకృత కూరగాయల మార్కెట్‌ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనం పెట్టి మార్కెట్ను పూర్తి చేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి ఉన్న కట్టడాలు శిధిలావస్థకు చేరే పరిస్థితి వస్తుందని ఆలేరు పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ను




వెంటనే పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

అసంపూర్తి నిర్మాణాలతో ఉన్న మార్కెట్ పరిసరాలను పరిశీలించి మార్కెట్ నిర్మాణం పూర్తి చేయడం కొరకు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి యం ఏ ఇక్బాల్, పట్టణ నాయకులు మొరిగాడి రమేష్, మోరిగాడి చంద్రశేఖర్, వడ్డేమాన్ బాలరాజు, రాజేష్, మోరిగాడి లక్ష్మణ్, గనగాని రాజు, సాయిని కళ్యాణ్, సకినాల సిద్ధిరాములు, వెంకటేశం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రమ దోపిడీ చేయిస్తున్న యాజమాన్యాలు, అధికారులు

### పట్టించుకోని ప్రభుత్వాలు

### దాసరి పండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**భువనగిరి, మార్చి 09(వార్తా వేదిక సూర్య):**

ప్రైవేటు కంపెనీ యాజమాన్యాలు కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అధికారులు ప్రభుత్వ ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోవడంలేదని %ఎఙబ% జిల్లా అధ్యక్షులు దాసరి పండు అన్నారు.

ఈరోజు నా బోనగిరి పట్టణంలోని ఇండస్ట్రీ ఏరియాలో సిఐటియు ఆధ్వర్యంలో బోనగిరి ఇండస్ట్రీ ఏరియాలో కార్మికుల సమస్యలు సర్వే చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని యాజమాన్యాలు తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమాను తూచుకుంటున్నారని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి కంపెనీ ప్రిన్సెస్ లోనే నివాసం ఉంచుకుంటూ ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా అదనపు గంటలు పనిచేయుచుకుంటూ



ఎలాంటి కార్మిక చట్ట లాభాలు గడిస్తున్నారని ప్రభుత్వ అధికారులు లేబర్ అధికారులు జిల్లా కేంద్రమైన కళ్ళు ఉండి చూడనట్టుగా విహరిస్తున్నారని వెంటనే ఇండస్ట్రీ ఏరియాలో కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు పులేందర్ రమేష్ గణేష్ ఐలేష్ వెంకయ్య కొమురయ్య లక్ష్మీ ఎల్లమ్మ పుల్లమ్మ హేమలత లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.







## మన ఊరి హెూటల్ కొండమల్లేపల్లి పట్టణంలో ప్రారంభించిన ఖమ్మం జిల్లా జడ్జి వస్కుల శ్రీనయ్య

దేవరకొండ, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో కొత్త బావి ఎక్స్ రోడ్ నందు వస్కుల లక్ష్మయ్య నూతనంగా ఏర్పాటు చేసిన మన ఊరి హెూటల్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మన ఊరి హెూటల్ ప్రారంభించిన ఖమ్మం జిల్లా జడ్జి వస్కుల శ్రీనయ్య హెూటల్ యజమానిని అభినందించిన జడ్జి శ్రీనయ్య.. కార్యక్రమంలో అతిథిగా కొండమల్లేపల్లి మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి వేమన రెడ్డి, మాడుగుల యాదగిరి, యాదయ్య, దస్రు నాయక్, జితేందర్, కాసర్ల వెంకటయ్య మరియు కోడిదల వెంకటయ్య, అదిరాలా కృష్ణయ్య, వస్కుల వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆంజనేయులుని పరామర్శించిన మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): డిండి మండలంలోని గొనబోయినపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గున్నమోని ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆంజనేయులు ని



పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, రాఘవాచారి, మల్లయ్య, శ్రీను, వడ్త్యా బాలు తదితరులు పాల్గొన్నారు

## కేవీ పిఎస్ జిల్లా సమావేశం విజయవంతం చేయండి

### కుల వివృక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరిక. విజయ్ కుమార్



దేవరకొండ, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలో పీఏపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరికే విజయ్ కుమార్ మాట్లాడుతూ తేదీ .10.3.2025. సోమవారం ఉదయం 10 గంటలకు నల్గొండ లోని స్థానిక అంబేద్కర్ భవనంలో కుల వివక్షత వ్యతిరేక పోరాట నల్లగొండ జిల్లా స్థాయి సమావేశం జరుగును ఈ సమావేశానికి రాష్ట్ర కెవిపిఎస్ ప్రధానకార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరవుతారు ముఖ్యమైన సమావేశం ఈ సమావేశంలో జిల్లాలో కెవిపిఎస్ పార్టీని బలోపేతం దళితులపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టేందుకు భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో నిర్ణయించబోతుందని సమావేశం ముఖ్య ఉద్దేశం ప్రతి మండలం నుండి కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని పెరిక విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

## నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి

### నల్లగొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): నాణ్యమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందుబాటులో ఉంచే శాస్త్రమైన ధరలకు అందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ రోడ్ లోని హెూటల్ ఎదురుగా నూతనంగా నెలకొల్పిన నందిని కిచెన్ టిఫిన్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని కోరారు. స్వచ్ఛమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని కోరారు. నందిని రెస్టారెంట్లు ఆహార



పదార్థాలను ప్రజలకు సరసమైన ధరలకు అందించాలని కోరారు. నల్లగొండ పట్టణ ప్రజలతో పాటు జిల్లాలోని ఇతర ప్రాంత ప్రజలు ఈ రెస్టారెంట్ ను సందర్శించి ఆశీర్వదించాలని కోరారు .నందిని రెస్టారెంట్ యజమాని రాపాలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సౌత్ ఇండియన్ చైనీస్ అన్ని రకాల ఆహార పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నందిని రెస్టారెంట్ యజమానులు తాడిశెట్టి సంతోష్ జల్లా కిరణ్ కుమార్ వర్గాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

### బిజెపి రాష్ట్ర నాయకులు బండారు ప్రసాద్.

### అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): నల్లగొండ పట్టణంలోని 36వ వార్డు యాటకన్నా రెడ్డి కాలనీలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ( ఏ ఎస్ డబ్ల్యూ ఓ) వారి ఆధ్వర్యంలో రక్ష బ్లడ్ సెంటర్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, బండారు ప్రసాద్ , బొజ్జ నాగరాజు , పజూరి స్వామి గౌడ్ (అడ్వకేట్) , సిలిగిరెడ్డి విక్రం రెడ్డి, గుర్రం వెంకన్న, కంచర్ల జానా రెడ్డి లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమానికి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి అమ్మా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, మరియు స్వచ్ఛందంగా యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి బండారు ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం చేయడం.. గొప్ప దానంగా పరిగణిస్తారు. ఒకరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాల్ని కాపాడవచ్చు. అందుకే రక్తందానం చేసే వారిని ప్రాణదాతలుగా పేర్కొంటారు. రక్తదానం చేయడం వల్ల.. ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాన్ని కాపాడవచ్చు. అయితే.. రక్తదానం చేసినవారికి కూడా ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి. రక్తదానం చేసినప్పుడు రక్తంతో పాటు, ఆర్బీసీ, ప్లాస్మా కూడా వేర్వేరు వ్యక్తులకు దానం చేయవచ్చు. అంటే, రోగి అవసరానికి అనుగుణంగా మనం రక్తాన్ని అందించి ప్రాణాన్ని






కాపాడవచ్చున్నమాట అని అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అమ్మా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు, రక్తదానం చేసిన యువకులందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు సురకారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రక్త దానం అనేది దరిదాపుగా ప్రాణ దానం లాంటిది. రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. 'అమ్మకం' అనకుండా 'దానం' అని ఎందుకు అన్నారంటే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైతిక విలువల ప్రకారం ఒకరి శరీరంలో ఉన్న అవయవాలని (ఉ.కంటి పొర, చర్మం, గుండె, మూత్ర పిండం, రక్తం, వగైరాలు) మరొకరి అవసరానికి వాడ దలుచుకున్నప్పుడు వాటిని దాత స్వచ్ఛందంగా ఇవ్వాలే తప్ప వ్యాపార దృష్టితో అమ్మకూడదు. కనుక ప్రపంచంలో చాల మంది రక్తాన్ని దానం చేస్తారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా పాల్గొన్న యువకులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

అలాగే అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు యలిజాల శంకర్ మాట్లాడుతూ ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం పేద ప్రజలకు అండగా ఉంటూ, వారి కష్టసుఖాలను తెలుసుకొని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కొంత నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా రక్తదానం కూడా చేయాలని ఉద్దేశంతో ఈరోజు రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న యువకులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్, గ్రూప్ చైర్మన్ కంచర్ల రఘురాం రెడ్డి, కోశాధికారి పాలకూరి నర్సింహ గౌడ్, జనరల్ సెక్రెటరీ దోనాల లింగారెడ్డి, జాయింట్ సెక్రటరీ కట్టెబోయిన సంజీవ యాదవ్, ముఖ్య సలహాదారులు యలిజాల శంకర్, తుపాకుల ప్రవీణ్, అయితరాజు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తుమ్మలపల్లి మహేష్, చర్లపల్లి అశోక్, మందడి రామ్ రెడ్డి, దేప నవీన్ రెడ్డి, మహమ్మద్ లతీఫ్, దూదిగామ నాగరాజు, హరి, సందీప్, వెంకన్న, భూతరాజు గిరిబాబు, భూతరాజు సైదులు, లక్ష్మణ్, శేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# "రవన్న" అస్తమించని సూర్యుడు

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో, కమ్యూనిస్టు పార్టీ పోరాటాలకు ఆకర్షితుడై, తాను చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి రాయల సుభాష్ చంద్రబోస్ అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఈఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నాగేషు అన్నారు. ఆదివారం సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం శ్రామిక భవన్‌లో కా.చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ చిన్న వయసులోనే తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాలకు ఆకర్షితుడై తాను చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశాడని అన్నారు, సమాజంలో దోపిడీ, పీడన,అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించాడని కొనియాడారు.

గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిజనులకు,దళిత బహుజనలకు రవన్నగా మరి వారికి ఆత్మస్థైర్యం నేర్పాదని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం,దున్నేవానికే భూమి నినాదంతో ఊపందుకున్న నక్సలైట్ ఉద్యమానికి వెన్నెముకలా పనిచేశాడని అన్నారు. వేలాది ఎకరాల పోడు భూములను పేదలకు పంచిపెట్టారని, నిలవ నీడ లేని నిరుపేదలకు పోడు కొట్టించి గ్రామాలను నిర్మించాడని అన్నారు. తనను తాను విప్లవీకరించుకుంటూనే ఎంతోమంది విప్లవ కారులను స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. రాజకీయంగా, సిద్ధాంత పరంగా ఎన్ని అభిప్రాయాలు ఉన్నా పార్టీ ఐక్యతకోసం అహర్నిశలు




కృషి చేశాడని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని దుయ్యబట్టారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న అందించిన స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బి.వి చారి,రావుల వీరేష్, బొంగరాల నర్సింహా,దాసరి నర్సింహా, జానపాటి శంకర్, కత్తుల చంద్రశేఖర్, బొమ్మపాల అశోక్, మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వన మహెూత్సవ్ అవార్డు అందుకున్న డాక్టర్ శోభారాణి

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చే వనమహెూత్సవం కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం విభాగం 2024వ సంవత్సరంలో అత్యధిక మొక్కలు నాటి వాటిని సంరక్షించినందుకు గాను కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) వారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ హైదరాబాద్ కోఆర్డినేటర్ డాక్టర్ శోభారాణికి వన మహెూత్సవం అవార్డును అందచేసి అభినందించారు. హైదరాబాద్‌లో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఐఐ తెలంగాణ స్టేట్ చైర్మన్ డి.సాయి ప్రసాద్ డాక్టర్ ఎస్ శోభారాణికి ఈ అవార్డును అందజేశారు.




ఈ సందర్భంగా జేఎన్టీయూహెచ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ హైదరాబాద్ కోఆర్డినేటర్ ఎస్ శోభారాణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విరివిగా కార్యక్రమాలు చేస్తూ, పెద్దయెత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం వల్ల గత మూడు సంవత్సరాలుగా తాము అవార్డులను అందుకుంటున్నామని చెప్పారు. జేఎన్టీయూ కళాశాల ఇచ్చిన ప్రోత్సాహంతోనే అవార్డులు సాధ్యమయ్యాయని తెలిపారు. దీనికి సహకరించిన జేఎన్టీయూ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ గార్లకు మరియు సిఐఐ విభాగానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సీఐఐ నుంచి వన మహెూత్సవం అవార్డు అందుకున్న డా. శోభారాణీ ని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మ బోయిన కేశవులు ముదిరాజ్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుకు డా. శోభారాణి చేస్తున్న కృషిని నేటి తరం విద్యార్థులు, యువత గుర్తుచేసుకుని ఆమె చూపిన మార్గంలో పయనించాలని కోరారు.

# మిర్చి పంటను క్వింటాల్‌కు రూ.25వేలకు కొనుగోలు చేయాలి

### - డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మల్లేష్

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): మిర్చి పంటను క్వింటాలుకు 25 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మల్లేష్ డిమాండ్ చేశారు.ఆదివారం హాలియా మండలం ముక్కముల గ్రామంలో డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మిర్చి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చిని ఆహారపంటగా గుర్తించి..మద్దతు ధరల జాబితాలో చేర్చాలి.పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలన్నారు. ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టడం లేదనారు క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చిని వ్యాపార పంటగా కాకుండా ఆహారపంటగా గుర్తించాలి మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ల ద్వారా రూ.25వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 2023లో క్వింటా మిర్చి రూ.25,500 పలుకగా ఇప్పుడు కేవలం రూ.10వేల నుంచి 11వేలకే కొనుగోలు చేస్తుండటంపై మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల ఎకరాల్లో మిర్చి సాగైందని, రాష్ట్రంలో ఈ ఏడాది 447 మంది రైతులు చనిపోయారని, ఇంతమంది రైతులు చనిపోతున్నా మిర్చి ధరలపై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు జిల్లా నుండి మంత్రి ఉండి ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు.

కారం లేకుండా కూర తినే పరిస్థితి ఉందా? అని



ప్రశ్నించారు. గతంలో వామపక్షాల భాగస్వామ్యంతో పనిచేసిన యూపీఏ ప్రభుత్వం మిర్చికి 10% కంటే ధర తగ్గినప్పుడు గిట్టుబాటు ధర కోసం చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా పర్యటనలో రూ.500 కోట్ల డాలర్ల ఆయుధ హెలికాప్టర్ల కొనుగోళ్లపై ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ఒప్పందం చేసుకున్న మోడీ...అమెరికా, చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే తేజా, ఆర్మూర్ రకం మిర్చి గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులు పురుగుమందులపై రూ.50వేల పెట్టుబడి పెడితే 18% జీఎస్టీ పేరుతో రూ.9వేలు పన్ను కట్టాల్సి వస్తోందని వివరించారు. పంట అమ్మకాలపైనా జీఎస్టీ వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పంటలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎరువులపై 10-30% పన్నులు, డీజిల్, పెట్రోల్‌పై కమీషన్లు దండుకుంటున్న కేంద్రప్రభుత్వం మిర్చి పంట ధరను 60% తగ్గించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ దుర్మార్గంగా వ్యవహరించే ప్రభుత్వాలున్న తరుణంలో ఉద్యమించకపోతే రైతు సమస్యలు పరిష్కారం కావన్నారు.

వివిధ రకాల తెగుళ్లకు రైతు ఒక్కసారి పురుగుమందు కొడితే ఎకరానికి రూ.2వేలకు పైగా ఖర్చు వస్తుందని, అలాంటిది సీజన్‌కు 20 సార్లకు పైగా పిచికారీ చేయాల్సి వస్తోందన్నారు. పురుగుమందులపై రూ.లక్ష పెట్టుబడికి జీఎస్టీ కేంద్రానికి రూ.18వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేకులుగా ఉన్నాయన్నారు. మిర్చి ధర రూ.15వేలకు తగ్గకుండా చూస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మిర్చి బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. సుగంధద్రవ్యాల బోర్డు నుంచి విడదీసి మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ నాయకులు పెద్దగోని అనిల్,గిరి సైదులు, పెద్ది శివ, అంజయ్య రైతులు వెంకటరెడ్డి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు.

### సామాన్యుల కోసమే వైద్య శిబిరం ఏర్పాటు.

### పేద ప్రజలందరికీ ఆర్కేఎస్ ఫౌండేషన్ అండ

### బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ యాదవ్

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): పేదల ఆరోగ్య పరిరక్షణకు కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్ కె ఎస్ ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లి రామరాజు యాదవ్ కోరారు.ఆర్ కె ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆధ్వర్యంలో 8వ వార్డు అక్కలయిగూడెం లోని తమ క్యాంప్ కార్యాలయం వద్ద ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ సామాన్యులకు ఉచిత విద్య సేవలు అందించడం కోసమే ఐకాన్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు.వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా తమ రోగాన్ని






తెలుసుకుంటే తగిన చికిత్స తీసుకోవడానికి ఆస్కారం దొరుకుతుందని దీంతో వ్యాధి ప్రారంభంలోనే స్వల్ప కాలిక చికిత్సలతో నయం చేసుకోవచ్చన్నారు.అయితే ప్రజలతో వ్యాధుల పట్ల అవగాహన లోపంతో పాటు పేదరికం వలన చాలా మంది వ్యాధి నిర్ధారణ పరీక్షలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు.దీంతో వ్యాధులు ముదరడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు.ఉచిత హెల్త్ క్యాంప్‌ను ప్రతి ఒక్కరు వినిగించుకోవాలని సూచించారు. ఆర్కే ఎస్ ఫౌండేషన్ ద్వారా చెప్పటిన సేవ కార్యక్రమాలు కొనియాడారు. మరెన్నో సేవ కార్యక్రమాలు విస్తృతంగా చేపడతాం అని కొనియాడారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసమే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐకాన్ హాస్పిటల్ వాటిని ఆయన ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.శశాంక్, డా.శంకర్ కన్నా, డా.శశీంద్ర, డా.సాయి మౌనిక, డా.కడిమి సాయి లావణ్య, డా.నీలకంఠం సైదులు, డా.రాము గంజి మరియు మెడికల్ క్యాంప్ నిర్వాహకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.